# Video Course / Live Tutor
# For Board Exams

PLUTUS Academy

From early adopters of new technology in field of Under class 10th education and 10 to 12th Education. Plutus Academy has helped large number of students during their career. May it be for UPSC and Banking exams or Online tuition for class 6 to 12th.
Video courses for class 6 to 12th constitutes Syllabus wise topics with about 300-500 Video lectures for each class, Sample Papers , Quiz , Sample Papers with solutions , Previous year question papers of board exam (applicable for class 10th and 12th)
Teaching of subjects according to Marking scheme and Blue print of CBSE.
We offer these courses in two variants


1. **Online**
2. **Pen drive**

Online module is accessible through INTERNET where as Pen-drive module is accessible without Internet. In both these modules you also get to access doubt clearing classes conducted Online on every week end. Students also get a panel to ask question and eminent faculties reply them through that.

## What you get?




## Available Courses





To Purchase Visit : http://plutusacademy.com/online-tutor/
For Any Query : Call us at +9718552212, 0120-430-89-58
Email us : info@plutusacademy.com

https://studymaterial.oureducation.in/
http://onlinekhanmarket.com/

https://studymaterial.oureducation.in/ Check Demo http://plutusacademy.com/online-tutor/

# MARKING SCHEME FOR SAMPLE QUESTION PAPER (2017-18)

## for the Board Exams March / April - 2018

## తెలుగు

## TELUGU

(Code:107)

Class: XII

Marks: 100

Time : 3Hrs

---

### విభాగం – ఎ (SECTION - A)

**1) (అ) ఈ క్రింది వానిలో ఒక దానికి గణవిభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి.**

**1×5=5**

- గురు, లఘువుల గుర్తింపునకు – 1మార్కు
- యతి, ప్రాసల గుర్తింపునకు – 1 మార్కు
- గణముల గుర్తింపునకు – 1 మార్కు
- లక్షణ సమన్వయం – 2 మార్కులు

**i)**

| | మ | స | జ | స | త | త | గ | |
|---|---|---|---|---|---|---|---|---|
| | U U U | I I U | I U I | I I U | U U I | U U I | U | – 1 మార్కు (గణాలు); – 1 మార్కు (గురు లఘువులు) |
| ప్ర. | చో ద్యం బ | య్యెడి నిం | తకాల | మరిగెన్ | శోధించి | యేమేని | సం | |

**లక్షణము :**

- అక్షరములు : 19 – 1/2 మార్కు
- యతి : 1 – 13 అక్షరములు – 1/2 మార్కు
- ప్రాస : 2వ అక్షరము – 1/2 మార్కు
- గణములు : మ.స.జ.స.త.త.గ – 1 మార్కు
- ప్రాస నియమం గలదు – 1/2 మార్కు

**ii)**

| నజ | నజ | నజ |
|---|---|---|
| I I U | I I I I | I I I I |

ప్ర. **చదివిం చిరి నను గురువులు,**

| నజ | త | ర | సగ | |
|---|---|---|---|---|
| I I I I | U U I | U I U | U I I U | – 1/2 మార్కు; – 1/2 మార్కు |

**చదివితి ధర్మార్థ ముఖ్య శా స్త్రంబులునే**

- లక్షణములు – 1/2 మార్కు

యతిమైత్రి : 1–4 వ గణాల మొదటి అక్షరాలైన చ, సలకు యతిమైత్రి

https://chat.whatsapp.com/IflCRtk4apiLqRUW6NbN8T https://t.me/joinchat/DPn4Cw-Mf-1UspeM7sz1eQ

1) నాలుగు పాదాలుండును.

2) 1, 3 పాదాలకు మూడు గణాలు,

2, 4 పాదాలకు 5 గణాలు ఉండును.

3) మొదటి రెండు పాదాలను 1 భాగంగాను, చివరి రెండు పాదాలను ఒక భాగంగాను విభజించవలెను.

4) నల, నగ, సల, భర, త అనే చతుర్మాత్ర గణాలు మాత్రమే ఉండవలెను.

5) బేసి గణం ( 1, 3, 5, 7 ) మాత్రం జ గణము ఉండరాదు

6) ఆరవ గణం నల లేదా జ గణం ఉండాలి.

7) రెండు నాలుగు పాదాలలో చివరి అక్షరం విధిగా గురువై ఉండాలి.

■ లక్షణ సమన్వయం – 3 1/2 మార్కులు

■ ప్రతీ లక్షణమునకు 1/2 మార్కు చొప్పున ఇవ్వవలెను. ఎన్ని లక్షణములు వదిలేస్తే అన్ని 1/2 మార్కులు తీసివేయబడతాయి.

**(ఆ) క్రింది వానిలో రెండింటికి అలంకారాలను గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. 2×5=10**

■ అలంకారము గుర్తింపుకు – 1 మార్కు

■ లక్షణమునకు – 2 మార్కులు

■ లక్ష్య, లక్షణ సమన్వయము – 2 మార్కులు

i)ప్ర: క్షణములో పురములను భస్మీభూతము చేసిన సాక్షాత్తు ఈశ్వరుడు ఈ మహారాజే కదా!

**అలంకార గుర్తింపు :** ఇది రూపకాలంకారమునకు చెందినది.

**లక్షణము :** ఉపమేయ, ఉపమానములకు అభేదము చెప్పుట.

**సమన్వయము :** ఇందు ఉపమానమైన ఈశ్వరుని ఉపమేయమైన మహారాజునకు అభేదము చెప్పబడినది.

ii)ప్ర: తాటి యంత విల్లు ధరియించినాడవు

**అలంకార గుర్తింపు :** ఇది అతిశయోక్తికి చెందినది

**లక్షణము :** ఉన్న విషయమును ఎక్కువ చేసి చెప్పుట.

**సమన్వయము :** విల్లు పెద్దదిగా ఉండుట అన్నది గలదు కాని తాటి చెట్టంత ఎత్తుగాలేదు. ఉన్న విషయమును ఎక్కువ చేసి చెప్పబడినది కావున ఇది అతిశయోక్తి అలంకారమైనది.

iii)ప్ర: ఓ కృష్ణా! నీ కీర్తి రాజహంసవలె ఆకాశగంగలో ఓలలాడుచున్నది.

**అలంకార గుర్తింపు :** ఇది ఉపమాలంకారమునకు చెందినది.

**లక్షణము :** ఉపమాన ఉపమేయములకు అందమైన పోలిక చెప్పుట.

ఉపమాన ఉపమేయములకు సమాన ధర్మము ఉండవలెను.

ఉపమా వాచకము తప్పక ఉండవలెను

**సమన్వయం :** ఇందు శ్రీకృష్ణుని కీర్తి ఉపమానము రాజహంస ఉపమేయము కృష్ణుని హంసల ఇద్దరి కీర్తి ఆకాశగంగలో విహరించుట సమాన ధర్మము. 'వలె' అనునది ఉపమావాచకము.

**2) ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగులోనికి అనువదించండి. 1×7=7**

- పదముల అర్థములకు భావయుక్తముగా అనువాదము ఉండవలెను. - 5 మార్కులు
- అక్షర దోషములు ఉండరాదు. - 1 మార్కు
- తెలుగు భాష పదములను మాత్రమే వాడవలెను. - 1 మార్కు
- అక్షరదోషాలకు 1/8 మార్కు చొప్పున తగ్గించబడును.
- (అనేక పర్యాయములు ఇతర భాషా పదములు వాడినచో 1 మార్కు తగ్గించ వలెను.)

ఒక రెల్లు గడ్డికి ఒక దేవదారు వృక్షానికి సంబంధించిన కథ ఇది. కేవలం మన శక్తి సామర్థ్యాల పైన ఆధార పడకూడదు అని ఈ కథ తెలుపుతుంది. రెల్లుగడ్డి, దేవదారు వృక్షంతో వాదనకు దిగుతుంది.

దేవదారు వృక్షం తను ఎంతటి బలమైన గాలి వీచినా నిటారుగా నిలబడగలనని గొప్పగా చెప్పుకుంటుంది. అంతమాత్రమే కాకుండా రెల్లు గడ్డిని, స్వల్పమైన గాలికి కూడా ఊగిపోతావు అని ఆక్షేపణ చేస్తుంది.

అంతలో పెనుగాలి వీచటం వలన దేవదారు వృక్షం కూకటి వేళ్ళతో పెకిలింపబడుతుంది. రెల్లుగడ్డి మాత్రం కొద్దిగా వంగుతుంది, కాని దానికి ఎలాంటి హాని జరుగదు.

## విభాగం - బి (SECTION - B)

**3) క్రింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు వ్రాయుము. 5×2=10**

1) సత్ప్రవర్తనతో సమాజ శ్రేయస్సుకై కృషి చేసే వ్యక్తిత్వ సమపార్జనకు ప్రాథమిక బాధ్యత వీటిని విద్యార్థి దశలోనే అలవరచుకోవడం సర్వశ్రేయస్కరం.

2) మానవుల నిజమైన అభివృద్ధికి మనోవికాసానికి కొలసూచికలు నైతిక విలువలు ఇవి వ్యక్తుల శ్రేయస్సుతో పాటు దేశసంస్కృతి సంపదకు, మహోన్నతమైన గుణసంపదకు ఆలవాలంగా నిలుస్తాయి.

3) పెద్దలయందు గౌరవం, పిల్లల యందు వాత్సల్యం, ఇరుగు పొరుగు వారి యందు నిర్మలమైన ప్రేమ నిర్భాగ్యుల అసహాయుల యందు సేవాభావం మొదలైనవన్నీ నైతిక గుణాలే.

4) నైతిక జీవనము వలన గాంధీ మొదలైన వారు మహోన్నత కీర్తి పొందగలిగిరి.

5) సమర్థ సమగ్రత భారతీయతకు ప్రతీకగా నిలచుటకు నైతిక జీవనం గడపాలి.

- తగు సమాధానం కొంత వ్రాసినా 1 మార్కు ఇవ్వవలెను.

oureducation.in

## విభాగం - సి (SECTION - C)

**4) ఈ క్రింది విషయాలలో ఏదైనా ఒకదానిని గూర్చి రెండు వందల పదాల్లో వ్యాసం వ్రాయుము.**

**1×10=10**

- ఉపోద్ఘాతము / నిర్వచనము సరిగా ఉన్నచో - 2 మార్కులు
- విషయ విశ్లేషణ - 4 మార్కులు
- కారణములు / లాభములు - 1 1/2 మార్కులు
- పరిష్కార మార్గాలు నివారణోపాయమలు - 1 1/2 మార్కులు
- ముగింపు - 1 మార్కు
- పదజాల వాడుక పద్ధతి, వ్యాస రచనా రీతి, విషయ సమన్వయం, జాతీయములు, సామెతలు, సూక్తులు సందర్భానుసారం ఉపయోగించక పోయినను, అక్షరదోషములున్నను 2 మార్కుల వరకు తగ్గించవలెను.

**i) పల్లెలే దేశానికి వెన్నుముకలు - చర్చించుము.**

**పల్లె నిర్వచనము :** పల్లెలను గ్రామాలందురు దానికే జనపదమని పేరు. ఇందు జీవించేవారు స్వయం కృషితో తమ పోషణ చేసుకొనుటయేగాక ఇతరులకు తోడ్పడుట వారి సహజ గుణం.

**విషయ విశ్లేషణ :** భారతదేశము వ్యవసాయ ప్రధానమైన దేశం. అంతేకాక ఇక్కడ ఉండే కుల వృత్తులన్నీ పట్టణాలలో కర్మాగారాలుగా తీర్చిదిద్దబడుతున్నవి.

దేశాభివృద్ధికి పల్లెల సహకారమే పట్టుగొమ్మ గ్రామంలోని ప్రతీఇల్లు స్వయం సమృద్ధిలో గుభాళించును కనుకనే భారతదేశానికి పల్లెలే వెన్నెముక అని సమర్థింప గలము.

**కారణాలు / లాభాలు :** పట్టణాలకు, పరిశ్రమలకు కావల్సిన ముడి సరుకు పల్లెల నుంచి సరఫరా అవుట. పట్టణ నివాసానికి వెంపర్లాడుట. పల్లెలలో గల వనరులను నిర్లక్ష్య పెట్టుట.

**పరిష్కార మార్గాలు :** పల్లె ప్రజలు పట్టణాలకు వలస వెళ్ళకుండుట, వ్యవసాయాది రంగంలో ఆధునిక యంత్ర సామగ్రిని ఉపయోగించుట. పట్టణవాసపు వలసలను నియంత్రించుటకు కుల వృత్తులను ప్రోత్సహించుట.

**ముగింపు :** పల్లెలలో ఉండే నియమిత వనరులను మాత్రమే పట్టుకొని వ్రేల్లాడకుండా పట్టణపు సాధనలను, సదుపాయములను ఆధునిక పద్ధతులను వ్యవసాయాది రంగములలో ఉపయోగించుకొని ప్రగతి సాధించవలెనని నా ఆకాంక్ష అప్పుడే "వసుదైక సమున్నతి సాధ్యం".

- విద్యార్థులు సరైన జవాబు ఏది వ్రాసినను మార్కులు ఇవ్వవలెను.

**ii) స్వదేశ చదువు - విదేశ వృత్తి ఎంత వరకు సమంజసం వివరింపుము.**

**ఉపోద్ఘాతము :** స్వదేశ విద్య వివరణ : పుట్టిన దేశములోనే విద్యాభ్యాసం గావించుట నేర్చుకొన్న చదువుతో నైపుణ్యమును ఉపయోగించి విదేశాలలో వృత్తిరీత్యా స్థిరపడుట

**విషయ వివరణ :** మన విజ్ఞానాన్ని (పరాయి) ఇతర దేశాల ఉన్నతికి పాటుపడడమనేది వ్యక్తిగతముగా

oureducation.in

పురోగతి సాధించినప్పటికి ఈ పని దేశానికి హాని కలిగించుచున్నది.

"ఇంటి గుట్టు లంకకు చేటు" అన్నట్లు మన విజ్ఞానాన్ని ఇతరదేశాలకు వినియోగించడం సముచితం గాదు.

"జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అన్నది ఆర్యోక్తి అలాగే మన దేశవిజ్ఞానం మన దేశానికి మాత్రమే ఉపయోగపడితే మనదేశము అభివృద్ధి చెందిన దేశాలలో అగ్రస్థానమును ఆక్రమించి యుండేది.

**కారణాలు/లాభాలు :** చదువుకు తగిన ఉపాధి దొరకకుండుట, స్వదేశీయ జీవనంపై విముఖత, విదేశీయ వృత్తే సంఘ గౌరవంగా భావించుట.

**నివారణా మార్గాలు :** విదేశీ మారక ద్రవ్యం లభ్యమగుట, ప్రభుత్వము, ప్రైవేటు రంగంలో చదువుకున్న విద్యార్థులకు సరైన ఉపాధి ప్రోత్సాహం కల్పించ వలెను.

**ముగింపు :** "దూరపు కొండలు నునుపు" అనునట్లుగా ఇతరులను చూసి విదేశ వృత్తే గర్వముగా భావించక కన్నతల్లి వంటి స్వదేశాన్ని ఆదరించి గౌరవించి దేశాభివృద్ధికి పాటుపడుట ప్రతి భారతీయుని కర్తవ్యము.

### iii) వన్య ప్రాణి సంరక్షణ

**ఉపోద్ఘాతము :** వనమునకు నిర్వచనము

వన్య ప్రాణులను తెల్పుట వీటిని రక్షించుకొను మార్గములు తెల్పుట.

**విషయ విశ్లేషణ :** అడవిలో సాధుజంతువులు, క్రూర జంతువులు, శాఖాహారులు, మాంసాహారులు, అల్పప్రాణులు, స్థూల ప్రాణులు ఇలా ఉన్న రకరకాల ప్రాణుల గురించి తెల్పుట. మానవుడు తన స్వార్థంతో అడవులను నరకుట, జంతువులను తన అవసరాలకు సంహరించుట.

**లాభాలు :** అడవుల రక్షణ తద్వారా ఆక్సిజన్ సరఫరా జరుగుట, లాభదాయకమైన జంతు సంరక్షణ ద్వారా విలువైన వస్తువులను వాతావరణ సమతుల్యాన్ని సాధించుకొనుట. ప్రపంచంలో మనదేశానికి గౌరవ స్థానం కల్పించుట.

**నష్టాలు :** అడవులు నరకడంతో వాతావరణ కాలుష్యం పెరుగుట, వన్యప్రాణులు అంతరించుపోవుట, వస్తువుల ఉత్పత్తి తగ్గిపోవుట.

**పరిష్కార మార్గాలు :** ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన అడవీశాఖ అధికారులు నీతిపరులుగాను నిస్వార్థవిధి నిర్వాహకులుగాను వ్యవహరించి అడవుల సంరక్షణకు, వన్య ప్రాణి సంరక్షణకు పాటుపడాలి.

ప్రజలు తమ స్వార్థానికి వన్య ప్రాణులను బలి చేయకుండుట. ఇలా చేయడం వలన ఎన్నో వన్య ప్రాణులు మృగ్యమగుచున్నవి ఇలా వన్యప్రాణులు మృగ్యమైపోతే భావితరాలకు చిత్రముల ద్వారా మాత్రమే పరిచయము చేయవలసి వచ్చును.

"తస్మాత్ జాగ్రత్త"



oureducation.in

iv) **అంతరిక్ష పరీక్షలు – ప్రయోగాలలో భారతదేశ ప్రగతి.**

**ఉపోద్ఘాతము :** దాదాపు గాలి ఉండని ప్రదేశమే అంతరిక్షము అక్కడికి ప్రయాణం చేయడమే అంతరిక్ష విజ్ఞానము. దానిని తెలుసుకొనుటకు చేయు ప్రయత్నమే అంతరిక్ష పరిశోధన ఇది ఇతిహాస కాలము నుండి ఉంటున్నప్పటికి నవీన కాలంలో వాయు మండలము తరువాత ఉన్న ప్రదేశ పరిస్థితిని క్షుణ్ణముగా తెలిసుకొనుటకు ఎన్నో పరిశోధనలు జరుగుచున్నవి. వాటి కొరకై ఉపగ్రహాలు నిర్మింపబడుచున్నవి.

ప్రయోగించిన దేశాలు : రష్యా, అమెరికా మున్నగు దేశాలు.

భారతదేశ ప్రగతి : 1983 నుండి ఈనాటి వరకు

ప్రయోగించిన క్షిపణుల వివరణ వాటి ఉపయోగము సాధించిన ఫలితములు తెల్పుట.

**కారణాలు :** ప్రతీ దేశం విజ్ఞాన రంగంలో తమ ఔన్నిత్యాన్ని చాటుకొనుట, ప్రయోగించిన దేశాన్ని ప్రపంచంలో గౌరవస్థానంలో నిలబెట్టుట.

**లాభాలు :** సమాచార సంబంధిత రంగంలో అభివృద్ధి సాధించుట. ప్రగతిని సాధించుట వలన నేటి దినములలో ఒకరితో ఒకరు ప్రత్యక్షంగా సంప్రదించుకొనే అవకాశం ఏర్పడుట.

**ముగింపు :** చంద్రునిపై అన్ని వసతులతోను నివసించడం ప్రజలకు, విశ్వరహస్యాలను మేధాసంపత్తితో సాధించడం ప్రజలకు మహోపకారులుగా నిలచిపోవడం రేపటి పౌరులైన నేటిబాలల నిరంతర కర్తవ్యం.

## విభాగం – డి (SECTION - D)

**5) క్రింది వానిలో ఒక దానికి అర్థ సందర్భాన్ని వివరించుము.** **1×4=4**

- కవి పరిచయం – 1 మార్కు
- సందర్భమునకు – 2 మార్కులు
- భావము – 1 మార్కు

i) అన్యాయాన్నీ, అక్రమాన్నీ సహించడం అతని తత్వానికే విరుద్ధం.

**పాఠం:** చార్లీచాప్లిన్ రచయిత: సోదుం రామ్మోహన్

**సందర్భం :** ఆయన ఉత్తమ రచయితే కాక అన్యాయాన్ని సహించని వ్యక్తి అని తెలుపుతున్న సందర్భంలోని వాక్యమిది.

**భావం :** సంఘంలోని అక్రమాన్నిగాని, అన్యాయాన్ని సహించని వ్యక్తి అని భావం.

ii) అవివూరికే నేర్చుకుంటే వచ్చేవిద్యలు కావు

**కవి పరిచయం :** విద్వాన్ విశ్వంచే రచించబడిన అద్వితీయుడు అడవి బాపిరాజు అనే పాఠంలోనిది.

**సందర్భం :** కళలు ఊరికే నేర్చుకుంటే విజ్ఞానం లభించదని చెప్పిన సందర్భంలోనిది.

**భావం :** కళలను నేర్చుకున్న వదిలివేయటం కాక వీటిని మనసుతో నేర్చుకోవాలి వాటిని ముందు తరాలకు అందించాలి.



oureducation.in

**6) క్రింది వానిలో రెండింటికి సమాధానములు వ్రాయుము. 2×5=10**

- రచయిత, పాఠం పేరు - 1/2 మార్కు
- ప్రశ్న సందర్భమునకు - 1/2 మార్కు
- విషయాన్ని సమగ్రంగా, దోషరహితముగా, వాచకము నందలి మాటలలో వ్రాసినచో - 4 మార్కులు
- క్రింది అంశాల ఆధారంతో విద్యార్థి విపులంగా సమాధానం వ్రాయాలి.

i)ప్ర: కులపతిగా బాపిరాజు దొడ్డ మనసును చిత్రించుట.

1) హరిజన క్రైస్తవ బాలుని ఇంటిలో ఒకనిగా ఉంచుకొనుట
2) సర్వసమానత చాటడం
3) నమ్మకాలను త్రికరణ శుద్ధిగా వర్తించిన మనిషి
4) సహృదయత, సరసత, సదయతో పెరిగి పూచిన కుసుమం వల్లరీ గుచ్ఛం.

ii)ప్ర: డిక్టేటర్ చిత్రంలోని అంత్యోపన్యాసం సారాంశం ఏమిటి?

1) స్వేచ్ఛకోసం, దాస్యం కోసం పోరాడకండి.
2) జీవితాన్ని సౌందర్య పూరితంగా, స్వేచ్ఛాయుతంగా చేసే శక్తి మీకున్నది అని
3) సైనికుల శక్తిని ప్రజాస్వామ్యం కోసం వినియోగించమని
4) వృద్ధులకు రక్షణ, యువతకు ఉజ్వల భావన కోసం నడుం కట్టుట.

iii)ప్ర: 1) గోలకొండ పట్టణంలో అధికారులు కూడ వర్తకం చేయుట.
2) మీరుజుమ్లా వజ్రపు వ్యాపారం చేయుట.
3) అక్కన్న సేనాని కొన్ని ఓడలకు సొంతదారుడు అగుట.
4) పళ్ళు, బట్టలు బాగా శ్రద్ధగా తనిఖీచేయుట.
5) ఉన్ని పరిశ్రమ ఇనుము పరిశ్రమ సాగించుట.
6) కూరగాయలు, మాంసము అమ్మకం.

**7) క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు వ్రాయుము. 1×8=8**

- పాఠ్య పరిచయం - 1 మార్కు
- విషయ నిర్వచనం - 1 మార్కు
- విషయ విశ్లేషణ - 4 మార్కులు
- ముగింపు - 2 మార్కులు
- గమనిక: నాటిక లక్షణము తెలుసుకోకపోయినచో ఒక మార్కు తగ్గించ వలెను.

1)ప్ర: **కనువిప్పు :** రచయిత వట్టికోట ఆళ్వారు స్వామి

**ఉద్దేశ్యము :** విజ్ఞుడైన స్నేహితుడు దారితప్పిన ఒక మిత్రునికి కనువిప్పు కలిగించుట.



oureducation.in

**పాత్రల పరిచయం :** పాత్రల పేర్లు తెల్పుట - 1 మార్కు

పాత్రల ద్వారా విషయాన్ని అవగాహన గావించుట

**నేపథ్యము:** పెళ్ళైనాక భార్య తెలివి తక్కువదనీ, చదువు సంధ్యలు లేని మొద్దని మరొక పెళ్ళికి తయారై కట్టుకున్న భార్యను అన్యాయం చేయడం తగదని పట్టణపు గాలి తగలి కొడుకు పట్టపగ్గాలు లేకుండా ఎగురుతుంటే కన్న తండ్రి బుద్ధి చెప్పవలసినదిపోయి కొడుకుకి వత్తాసు పలుకుట. - 1 మార్కు

ఆ పరిస్థితుల్లో ఆడపిల్ల తండ్రి మనోవేదన

**విషయమును విపులంగా వివరించి సమన్వయం కావించవలెను. - 4 మార్కులు**

**ముగింపు :** ఆపదలో సరైన సలహానిచ్చి జీవితాన్ని సరిదిద్దగలవాడే నిజమైన స్నేహితుడు అనే విషయాన్ని కనువిప్పు నాటిక ద్వారా గ్రహించబడినది. - 1 మార్కు

ఆధునిక నాటకమైనప్పటికి నాటకీయత విలువలు కలిగిన పాఠ్యాంశమిది.

ii)ప్ర: 'పైపంట' నాటికకు ఆ పేరు సార్ధకమైనది.

**కవిపరిచయం :** ఈ నాటిక రచయిత నార్ల వెంకటేశ్వరరావు గారు.

**విషయ విశ్లేషణ :** చేతిలో పంటను చేతి నుండే దళారీలు తన్నుకుపోతుంటే తన కుటుంబ అవసరాలను వాయిదా వేసుకుంటూ జీవిస్తున్న ఎందరో రైతులు జీవనానికి అద్దం పట్టిన నాటికయిది. పాత్రల పరిచయం, సంభాషణ తగిన విధముగా విశ్లేషించుట.

**ముగింపు :** పై పంట, పైపంట అని కళ్ళన్నీ వాని పైనే పెట్టుకోవడమే గాని అనుభవానికి రాకపోవడం ఇందలి ముఖ్య విషయం.

పండించే వరకే పంట రైతుదని సగటు రైతు ఆర్థిక పరిస్థితిని కళ్ళకు కట్టినట్లు చూపించిన ఈ నాటికకు, పైపంట అనుపేరు సార్థక నామధేయమే.

**8) క్రింది దానిలో ఒకదానికి పరిచయం గావించి అన్వయ క్రమంతో ప్రతిపదార్థం వ్రాసి తాత్పర్యాలను పేర్కొనుము.** **1×8=8**

i) **ప్రతిపదార్థం :**

- కవిపరిచయం - 1/2 మార్కు, క్రియా పదంతో ముగింపు - 1/2 మార్కు
- సందర్భం-1/2 మార్కు, అన్వయక్రమం - 1 మార్కు
- అర్థాలు - 4 మార్కులు (ప్రతీ పాదమునకు 1 మార్కు చొప్పున నాలుగు పాదాలకు 4 మార్కులు)
- భావానికి - 1 మార్కు, విశేష అంశమునకు - 1/2 మార్కు

**కవి పరిచయం :** ఈ పద్యం శతలేఖినీ సురత్రాణ అనే బిరుదు పొందిన చరిగొండ ధర్మన రచించిన చిత్ర భారతం అనే ప్రబంధం నుంచి గ్రహించబడిన శ్రీ కృష్ణసత్య - పారిజాతం అనే పాఠ్య భాగంలోనిది.

**సందర్భం :** శచీదేవి చేసిన అవమానమునకు బాధపడుతున్న సత్యభామ స్థితిని వర్ణిస్తున్న సందర్భంలోని పద్యమిది.

**అన్వయక్రమం :** మదిన్ ఈసును కోపమున్, వహించి పులోమజ వేడిమాటక్కై గాసిలి, మేన, సొమ్ములడిపిన క్రన్నులన్, క్రమ్మెడు, నీటన్, చందనంబు, ఓ నరిలంగన్ + చేసి, శిరము, ఒయ్యన, వంచి, కపోలపాళిపైన్, చే, సమకొల్పి, ఒక్క+ఎడన్, చింతిలు చుండెడు అంతలోపలన్

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| మదిన్ | = | మనసులో |
| ఈసును | = | ఈర్ష్యనూ |
| కోపమున్ | = | కోపాన్నీ |
| వహించి | = | పొంది |
| పులోమజ | = | శచీదేవి |
| వేడిమాటక్కై | = | కఠినమైన మాటలకు |
| గాసిలి | = | బాధపడి |
| మేన | = | శరీరం పై ఉన్న |
| సొమ్ములుడిపి | = | ఆభరణాలను తీసివేసి |
| కన్నులన్ | = | కళ్ళల్లో |
| క్రమ్మెడు | = | ఉబకే |
| నీటన్ | = | నీటి ధారలు |
| చందనంబు | = | శరీరంపైనగల గంధాన్ని |
| ఓనరిలంగన్ + చేసి | = | కరిగించగా |
| శిరము | = | తలను |
| ఒయ్యన | = | కొంచెం |
| వంచి | = | వంచి |
| కపోలపాళిపైన | = | చెక్కిలి చివరన |
| చే | = | చేయి |
| సమకొల్పి | = | నిల్పి |
| ఒక్క + ఎడన్ | = | ఒకవైపున |
| చింతిలుచుండెడు నంతలోపలన్ | = | దు:ఖిస్తూ ఉండగా (ఉండెను) |

**భావం :** శచీదేవిచే అవమానించబడిన సత్యభామ శరీరంపైన ఆభరణాలను తీసివేసి కొంచెం తల వంచి చెక్కిలి పై చేయి పెట్టుకొని దు:ఖిస్తున్నదని కవి చెప్పెను.

**వ్యాకరణం :** ఛందస్సు = ఉత్పలమాల

అలంకారం = స్వభావోక్తి

ii) **ప్రతిపదార్థం :**

**కవి పరిచయం :** కవి సార్వభౌమకు బిరుదాంకితుడైన మహాకవి శ్రీనాథునిచే విరచితమైన 'హరవిలాసం' నుండి గ్రహించబడిన 'స్పర్థ' అను పాఠ్యాంశంలోనిది.

**సందర్భం :** శివుడు అర్జునునిలో తనలో పోరునకు తలపడమని తెలపుమన్న సందర్భంలోని పద్యమిది.

**అన్వయక్రమం :** ఏమోఛ, నా హృదయం, నిన్ను గని, ఇట్లే, భామ సన్నిధిన్ చాపమందు, అసమై, ఉబ్బుచున్నయది, నీ బాహో ప్రతాపంబు, నిస్సీమంబేని, ఒక కొంతసేపు, ఇచటన్, ఉజ్జృంభించి, రాజేయుమా, నీ మీదన్, నిశిత, నానా, క్రూర, నారాచముల్, న్ని గుడింపుము.

**ప్రతిపదార్థం :**

| | | |
|---|---|---|
| ఏమో | = | ఏమిటో |
| నీ హృదయం | = | నీ మనసు |
| నిన్నుగని | = | నిన్ను చూచి |
| ఇట్లే | = | ఈ విధంగా భామసన్నిధిన్ |
| చాపమందు | = | బాణ ప్రయోగమునందలి |
| అసమై | = | కోర్కెతో |
| ఉబ్బుచున్నయది | = | ముచ్చట పడుతున్నది |
| నీ బాహో | = | నీ బాహుబల |
| ప్రతాపంబు | = | పరాక్రమము |
| నిస్సీమంబేని | = | అంతులేనిదైతే |
| ఒక కొంతసేపు | = | ఎంతో కొంత సమయం |
| ఇచటన్ | = | ఇక్కడ |
| ఉజ్జృంభించి | = | విజృంభించి |
| రాజేయుమా | = | ప్రదర్శించి చెలరేగుమా! |
| నా మీదన్ | = | నా పై |
| నిశిత | = | వాడియైన |
| నానా | = | వివిధములైన |
| క్రూర | = | భయంకరమైన, జాలిలేని |
| నారాచముల్ | = | ఇనుప బాణములు |
| నిగుడింపుము | = | ఎక్కుపెట్టుమా! |

**భావం :** అదేమిటో గానీ, నిన్నుచూచినచో ఈమె (చెంచెత) సన్నిధిలో నా హృదయము బాణ ప్రయోగము నందు కోరికతో, ఉత్సాహపడుతున్నది. నీ బాహుబలము అంతులేనిదైతే కొంతసేపు ఇచట విజృంభించి నాపై నిశితబాణ పరంపరను ప్రయోగింపుము.

**వ్యాకరణం :** మ,స,జ,స,త,త,గ శార్దూలము



oureducation.in

**9) క్రింది వానిలో ఒకదానికి అర్ధసందర్భమును వివరింపుము. 1×4=4**

- సందర్భం : కవిపరిచయం – 1మార్కు, సందర్భం – 2మార్కులు, భావం – 1మార్కు

**i) కవిపరిచయం :** సుద్దాల హనుమంతు రచించిన పల్లెటూరి పిల్లగాడా నుంచి గ్రహించబడినది.

**సందర్భం :** పశువులు కాచే పాలబుగ్గల జీతగాడు అటవిలోని బండపై కూర్చుని కన్నీరు కారుస్తున్న అతని దు:ఖానికి కారణాలు అన్వేషిస్తూ కవి పలికిన పలుకులివి.

**భావం :** నీది వెలుగులేని జీవితమా అని అడిగెనని భావం

**ii) కవిపరిచయం :** తెలుగు వచన కవిత్వానికి మూలస్తంభమైన కుందుర్తి ఆంజనేయులు రచించిన నగరంలో వాన అనే పాఠ్యాంశంలోనిది.

**సందర్భం :** నగరంలో కురిసే వాన స్వభావాన్ని వర్ణిస్తున్న సందర్భంలోని వాక్యమిది.

**భావం :** బారులు తీరిన పసిబాలలపై జాలిగా సన్ననితుప్పర కురుస్తుందికాని జలజలా వర్షం కురవదని భావం.

**10) క్రింది వానిలో ఒకప్రశ్నకు జవాబు వ్రాయుము. 1×8=8**

**i)**ప్ర: నగరంలో వాన :

కవి పరిచయం – 1 మార్కు, ఉద్దేశ్యం – 1 మార్కు

- నగర జీవితం పై వర్షానికి గల అవగాహన అనే విషయం పై విశ్లేషణ – 5 మార్కులు, ముగింపు – 1 మార్కు
- పేరాలుగా విభజించి వ్రాయవలెను.
- అక్షర దోషములు ఉన్నచో 1 మార్కు తీసివేయవలెను.

**కవిపరిచయం :** కుందుర్తి ఆంజనేయులు రచించిన నగరంలో వాన అనే పాఠంలోనిది. – 1 మార్కు

**ఉద్దేశ్యం :** వాన స్వభావాన్ని దాని దయాదక్షణ్యాలను తెలుపుట. – 1 మార్కు

**విషయ విశ్లేషణ :** 1 మార్కు

1) నగర దర్శనకు భాగ్యం భావించుట.
2) మధ్య తరగతి ప్రజలు ఎక్కువ. వీరు గొడుగు కొనుటకు స్థోమత లేకుండుట, గోనె సంచి కప్పుకొనుట మోటుగా భావించుట.
3) నగర ఉద్యోగస్థుల అవస్థను వివరించుట.
4) బడిపిల్ల వానితో ఆడే ఆట.
5) పేదల పట్ల జాలి
6) నాజూకు నాగరీకుల బాధలు
7) వర్షపు వికటాట్టహాసం, వీటిని వివరించుట.

**ముగింపు :** అద్దాల వంటి నగర సిమెంట్ రోడ్ల పై తమ ప్రతిబింబాలను చూసుకొంటూ మురిసిపోయే వర్షపు వర్ణన కవి హృదయం నాకు నచ్చినది. – 1 మార్కు



oureducation.in

**ii)**ప్ర: స్పర్థ

**కవిపరిచయం :** శ్రీనాధునిచే రచించబడిన స్పర్థ పాఠంలోనిది.

**ఉద్దేశ్యం :** ప్రబంధ పరిచయంగావించుట, వ్యక్తులు తమ ఘనత ప్రదర్శించుకొనుట.

**విషయ విశ్లేషణ :** 1) సూకరము నేల కూలుట. 2) శివుని అధిక్షేపణ 3) అర్జునుణ్ణి నిందించుట 4) అర్జునుణ్ణి శివుడు అవహేళన చేయుట 6) ఇంద్రకీలాద్రి పై అర్జునుని తపస్సు, 7) అర్జునుడు శివునికి హితవు పలుకుట. కవి పరిచయం శ్రీనాథుని కనకాభిషేక వివరాలు

**ముగింపు :** నర్మగర్భ సంభాషణకు లోబడి ఈ అంశము సాగినది. ప్రబంధ కావ్య అనుభూతి కలిగినది.

**11)** **క్రింది వానిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయుము.** **1×8=8**

**i)**ప్ర: **శతకం**

- నిర్వచనం - 1 మార్కు, మకుటం నిర్వచనమునకు - 1 మార్కు
- రకముల - 1 మార్కు , లక్షణాలు - 2 మార్కులు, ప్రయోజనం - 1 మార్కు
- భక్త మార్గముతో అన్వయించుట - 2 మార్కులు = 8 మార్కులు

**నిర్వచనము :** శతకం అనగా నూరు కాని అంతకంటే ఎక్కువ కాని పద్యాలు ఉండవలెను.

**మకుటము :** పద్యమున చివర ఉండునది. ఇది పద్యమునకు అందమును ఇచ్చును. మకుటము చివర పదముగాను, అర్ధపాదముగాను, ద్విపాదముగాను, పూర్ణ పాదముగాను ఉండును.

కర్త తన భావాలని ఏ పద్యమునకు ఆ పద్యమునందే కూర్చును కనుక వీటిని ముక్తకాలు అందురు.

ప్రయోజనము : 1) సంఘ దురాచారాల నిర్మూలనకు పాటుపడేది.
2) సంఘరీతి, నీతి తెలుపును.
3) మానవ ధర్మాలను, ఆచరించవలసిన రీతులను తెలుపును.

భక్తి మార్గమునకు పాటు పడిన శతకకర్తలు : కంచర్ల గోపన్న దూర్జటి మొ॥ వారు.

**రకాలు :**

భక్తి శతకాలు : నారాయణ శతకం, కాళహస్తీశ్వరశతకం దాశరథీ శతకం మొ॥నవి.

భక్తి మార్గం : అనుసరణకు ఉపకరించునట్లు వ్రాసిరి:

**లక్షణాలు :**

1) ఉన్నతమైన వ్యక్తిత్వం అలవడుట.
2) ధర్మసంస్థాపనకు ఉపకరించుట.
3) ఇంద్రియ నిగ్రహాన్ని పెంచుట.
4) భక్తిని పెంపొందించుట.

- భక్తి మార్గంతో ఏదైనా శతక పద్యాన్ని సమన్వయించ వలెను.

oureducation.in

ii)ప్ర: నాటకాలు

- నిర్వచనం - 1మార్కు, వివరణ - 1మార్కు, రకాలు - 2మార్కులు,
- నాటక సమన్వయం - 3మార్కులు, ముగింపు - 1 మర్కు = 8మార్కులు
- ముగింపునందు లేఖకుని అభిప్రాయం అనివార్యం.

**నిర్వచనం :** "కావ్యానాం నాటకం రమ్యం". - 1 మార్కు

నన్నయ వాఙ్మయానికి ముందే నాటక సాహిత్యం కలదు. పాత్రల ద్వారా కథాంశము తెలియచేయునది.

**వివరణ :** నాంది, ప్రస్తావన సూత్రదారుని ఆధ్వర్యంలో కొనసాగును. పాత్రల ఔచిత్యంను సంభాషణా చాతుర్యముతో నాటక ప్రాశస్త్యం ఏర్పడును. - 1 మార్కు

కావ్యము నాటకం రమ్యం అన్నను నాటక ప్రక్రియ చెప్పుకో తగ్గప్రాచుర్యం లేకపోవడానికి కారణాలు

1) రంగస్థలం లేకపోవుట
2) కావ్య రచనకు ఉన్న ప్రోత్సాహం నాటక రచనకు లేకపోవడం.
3) నటులకు సంఘంలో గౌరవం లేకపోవడం మొ॥.

**రకాలు** : పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలు, సాంఘిక నాటకం ద్వారా సామాజిక మార్పుకు తోడ్పడును.

**రకాల సమన్వయం:** సంఘ దురాచారాలను ఎలుగెత్తి చాటి, రూపుమాపుటకు తోడ్పడును. -2మార్కులు

ఉదా : 1) గురజాడ వారి కన్యాశుల్కం ఆనాటి సంఘ దురాచారమైన కన్యాశుల్కాన్ని రూపుమాపుటకు ఉపమోగపడుట.

2) కందుకూరి వారి బ్రాహ్మణ వివాహం, పాను గంటి వారి కంఠాభరణం మొ॥ వాటినే ప్రయోగాత్మక నాటకాలుగా అభివర్ణించవచ్చును.

**నాటక సమన్వయము :** ఇవి భావ వైవిధ్యతకు, రచనా ప్రయోగం, ప్రదర్శన ప్రయోగంగా వెలువడినవి. దేశభక్తి, పురాతన సంఘ సంస్కరణాత్మకంగా నిలుచును. ప్రజల్ని చైతన్యవంతులు చేయుటకు ఉపకరణములు. - 3 మార్కులు

**ముగింపు :** నాటకంలో ప్రత్యక్ష అనుభవం కలుగును ప్రేరణకు ఉపయుక్తమగును. నవరసానుభవం కలుగును. - 1 మార్కు

**12) క్రింది వానిలో రెండింటికి జవాబివ్వండి. 2×4=8**

- పరిచయం - 1మార్కు, విశిష్టత - 1మార్కు, రచనాశైలి వివరణ - 2 మార్కులు = 4మార్కులు

**కవి పరిచయం :** పెద్దన వివరములు తెలుపుట. - 1మార్కు

**రచయిత పరిచయం - విశిష్టత : -** 1మార్కు

1) అష్టదిగ్గజాలలో అగ్రగణ్యులు
2) గజారోహణ, గండపెండేరం తొడిగించుకొనుట వంటి సత్కారాలతో పాటు ఆంధ్ర

oureducation.in

సాహితీలోకంచే ఆంధ్ర కవితా పితామహునిగా బిరుదును ఆర్జించిన సాహితీ కేసరం.

3) రాయల మనోరథానుసారం ఆంధ్ర సరస్వతీ విహారంనకు అనువైన ప్రబంధ ఉద్యానవన నిర్మాణానికి నాంది పలుకుట.

**రచనా శైలి :** – 2మార్కు

1) "అల్లసాని వారి అల్లిక జిగిబిగి" అను నానుడికి అక్షరరూపమును ఇచ్చిన ప్రబంధ కవి.

2) ఈ పద్యములు అన్నియు వర్ణనలకు ప్రతీకలు

3) సమాస బంధం లేని పద గాంభీర్యం.

4) ఉద్వేగంలేని శీఘ్రగమనం

5) పేలవత్వంలేని స్వభావికత

6) వీటికి మచ్చుతునకగా నిలిచిన ప్రబంధం మనుచరిత్ర.

**కవి పరిచయం : శ్రీశ్రీ వివరములు తెల్పుట**

**విశిష్టత – రచనా శైలి**

1) శబ్ధాధికారం గలవాడు

2) ఆధునిక శబ్దశాసనుడు శబ్దాలు ఎంచుకొనే సమయాన వాటంతట అవే పదండి ముందుకు అంటే తోసుకువస్తాయి.

3) శబ్దప్రయోగంలో సౌందర్యమును కంటె సమాజ చైతన్యమునే కోరుకొన్న కవి శ్రీశ్రీ.

4) మాటల్ని కత్తుల్లా, తూటెల్లా, మంటలుగా మార్చటం ఆయనకు తెలుసు.

5) శక్తివంతమైన పద ప్రయోగం వల్ల ఉత్తేజం చెందిన సమాజం పెట్టుబడే దారి వ్యవస్థ పై తిరుగుబాటు చేయగలిగినది.

6) శబ్దాల ఎంపిక విషయంలో అమోఘమైన ప్రతిభ గల వాడు.

7) శబ్దాలతో కసరత్తు చేసి నవసమాజ నిర్మాణానికి ఉపయుక్తుడైనాడు.

8) శబ్ద ప్రయోగం ద్వారా జనం, జీవం సాధించగల అక్షర లక్షధికారి శ్రీశ్రీ.

అనితర సాధ్యం నామార్గం అన్న శ్రీశ్రీ మాటలో ఔచిత్యం ఉందని శబ్దశక్తిని నిరూపిస్తున్నది.

**కవి పరిచయం : తిరుపతి వెంకట కవులు** : రచనాశైలి, జనన విషయాలు వ్రాయాలి.

1) వీరు ఇద్దరు 1. దివాకర్ల తిరుపతి శాస్త్రి 2. చెళ్ళపిళ్ళ వేంకశాస్త్రి

వీరిద్దరూ ఒక తల్లి బిడ్డలు కాకపోయినా తెలుగు సాహితీమతల్లి కన్నబిడ్డలుగా మిగిలిపోయిరి. వీరి చర్యలు, వాదోపవాదాలు తెలుగు భాషా చరిత్రలో అజరామరంగా నేటికే దర్శనమిస్తున్నది.

**విశిష్టత – రచనా శైలి :**

1) వారు ఆశువుగా పద్యాలు వ్రాసేవారు.

2) ఒకసారి వ్రాసి పద్యాలను మళ్ళీ వాటిల్లో తప్పులు ఏమన్నా ఉన్నాయా అని తిరిగి చూసే అలవాటేలేని వారు.

కవిత్వంలో మాధుర్యం. సౌకుమార్యం లాలిత్యాలతో పాటు పౌరుషం కూడా ఒక పాలు కనబడును.

4) వీరి కవిత్వం ప్రాచీన కవిత్వానికి భరతవాక్యం నవీన కవిత్వానికి నాంది అని విమర్శకుల అభిప్రాయం.

5) పాండిత్య ప్రకర్షలేనివారు కూడా కవులుగా రచయితలుగా నిలబడేట్లుగా తమ రచనలను సమకూర్చి పెట్టిన ఘనత తిరుపతి వెంకట కవులదే.

oureducation.in